# తల్లిదండ్రులు గర్వించేలా విద్యార్థులు ఎదగాలి : కలెక్టర్--

## పదో తరగతికి 100 రోజుల ప్రత్యేక బోధన ప్రణాళిక---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05–విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, చదువుపై ఆసక్తి పెంపొందించుకుంటే తల్లిదండ్రులు, గురువులు మెచ్చే స్థాయికి ఎదగగలరని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు. చాగలమర్రిలో జరిగిన తల్లిదండ్రులు?గురువుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు.విద్యార్థుల విద్యా ప్రతిభ, క్రీడా నైపుణ్యాలు, బోధన అర్థం అవుతున్న విధానాన్ని తల్లిదండ్రులకు వివరించేందుకు ప్రభుత్వం మెగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రత్యేక బోధనా ప్రణాళిక అమల్లో ఉందన్నారు. చదువులో వెనుకబడిన వారిని రైజింగ్‌స్టార్స్‌గా గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.డొక్కా సీతమ్మ పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, అవసరమైతే మెనూలో మార్పులు చేస్తామని అన్నారు. మొబైల్ వినియోగాన్ని తగ్గించేలా తల్లిదండ్రులు, గురువులు పిల్లల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.బాల్య వివాహాలు నిషేధం18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలు జరిగితే అబ్బాయి?అమ్మాయి ఇద్దరి తల్లిదండ్రులపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. చదువు ఆపకుండా ఉన్నత విద్యను కొనసాగించేలా విద్యార్థినులను ప్రోత్సహించాలని సూచించారు.

# వైఎస్ఆర్ నగర్‌లో మెగా సమావేశం--

## విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడిన కమిషనర్--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05:నంద్యాల అర్బన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్ కెపిజిబి పాఠశాలలో శుక్రవారం ఉదయం నిర్వహించిన మెగా తల్లిదండ్రులు?గురువుల సమావేశంకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బి శేషన్న శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ ప్రత్యేకంగా విచ్చేసి పాఠశాల విద్యా కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.కమిషనర్ బి శేషన్న తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, చదువు పురోగతి, హాజరు, తరగతి గది ప్రవర్తనలను వివరంగా పరిశీలించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు?పాఠశాలల పరస్పర సహకారం అత్యంత అవసరమని సూచించారు.పాఠశాల పరిసర పరిశుభ్రత, నీటి సదుపాయాలు, శౌచాలయాల నిర్వహణ, విద్యార్థుల భద్రత అంశాలను కూడా పరిశీలించి, సిబ్బందికి అనుసరించాల్సిన మార్గదర్శకాలు అందించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పోటీ భావన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యాసం కోసం పాఠశాల చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఇలాంటి సమావేశాలు తరచూ నిర్వహించాలని అభిప్రాయం వెలిబుచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి వివరాలు తల్లిదండ్రులకు చూపించి సమగ్రంగా వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మంచి సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు సంక్షేమమే ప్రాధాన్యం

## - సిబ్బంది వినతులు స్వయంగా విన్న ఎస్పీ సునీల్ షొరాణ్--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05–నంద్యాల జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారాన్ని దృష్టిలో పెట్టుకుని "పోలీస్ సంక్షేమ దివస్" ను ఎస్పీ సునీల్ షొరాణ్ నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.సిబ్బంది వ్యక్తిగతంగా తెలిపిన వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, ప్రతీ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి త్వరితపరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.పోలీసు విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా సమస్యలను తొలగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.



# హోంగార్డుల సంక్షేమమే ముఖ్యం...

## - ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్..

విభారే న్యూస్ డిసెంబర్ 5 కర్నూలు జిల్లా ప్రతినిధి..హోంగార్డుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.63 వ హోంగార్డు రైజింగ్ డే సంధర్బంగా భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమిలియో



హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమనీలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు.హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మీడియాతో మాట్లాడుతూ హోంగార్డులకు,హోంగార్డు కుటుంబాలకు అమిలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు.ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యాన్సర్ , గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి,షుగర్, ఈ సి జి, 2డి ఎకో కార్డియాలజీ, హిమో గ్లోబిన్ టెస్ట్ వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చన్నారు. వైద్యుల బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. కర్నూలు అమిలియో హాస్పిటల్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్య భద్రత స్కీమ్ క్రింద వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు.స్క్రబ్ టైఫస్ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు.పంట పోలాలలో పని చేసే రైతులకు పురుగు కుట్టినప్పుడు జ్వరం ఎక్కువగా వస్తుందన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమిలియో హాస్పిటల్ వైద్యుల బృందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ సత్కరించారు.ఈకార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి,అమిలియో హాస్పిటల్ డాక్టర్లు,హోంగార్డు ఆర్ ఐ పోతలరాజు, జావేద్, నారాయణ,ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మనసున్న చోటే సేవ ఉంటుంది..

## - రాజీవ్ రెడ్డి యువ సైన్యం..



విభారే న్యూస్ డిసెంబర్ 5 ఎమ్మిగనూరు..రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం శుక్రవారం రోజు నిజమైన సేవాభావం తో నిండిపోయింది!"మనసు ఉన్న చోటే సేవ ఉంటుంది" అన్న మాటకు జీవం పోస్తూ రాజీవ్ రెడ్డి యువసేన ఆధ్వర్యంల బాలింతలకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమంఅత్యంత సేవా భావం తో, అత్యంత ప్రేమతో నిర్వహించబడింది.సమాజం కోసం పని చేయడం?అవసరం ఉన్న వారికి అండగా నిలవడం?ఇవి ఒక్కరి పనులు కాదు మనందరి బాధ్యత అని నమ్మే నాయకత్వం కలిగినరాజీవ్ రెడ్డి యువసేన కార్యకర్తల సేవా స్ఫూర్తి..ఈ రోజు ప్రతిచోటా కనిపించింది.తల్లుల కష్టాలు?పిల్లల ఆరోగ్యం?కుటుంబాల ఆశలు?అన్నీ గుండెల్లో పెట్టుకునిఈ యువత అందించిన పోషకాహారంవారి హృదయంలోని మానవత్వాన్ని మరోసారి వెలిగించింది."ప్రజల సేవలో వెలిగే చిరునవ్వే నిజమైన పరమానందం"అని ఈ కార్యక్రమం మరలా చాటిచెప్పింది.పాల్గొన్న నాయకులు, సభ్యులు:జెడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి.ప్రచార విభాగం అధ్యక్షులు చాంద్ భాషా.వాలంటరీ విభాగం అధ్యక్షులు బాబూలాల్.మండల యూత్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి,మండల కార్యదర్శి బి. వెంకటేష్, యువసేన నాయకుడు రాళ్లదొడ్డి చాంద్ బాషా ( అడ్వకెట్)అగ్రహారం రాము,రమేష్ రెడ్డి ఇంతియాజ్,నరసింహులు,బుజ్జి బాబు, శాంతిరాజు,గిడ్డయ్య సిరాల దొడ్డి మధు, కుమార్ రెడ్డి, సాయి.యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రులుగురువులు కలిసి రావాలి--

## శివనాగిరెడ్డి టిడిపి పార్టీ నాయకులు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05–నంద్యాల నగరంలోని నందమూరి నగర్, వైయస్సార్ నగర్ పరిధిలో ఉర్దూ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు?ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి హాజరై తల్లిదండ్రులు, గురువులు, స్థానికులతో కలిసి పాఠశాల పురోగతి, విద్యార్థుల అభివృద్ధిపై ఆలోచనలు పంచుకున్నారు.శివనాగిరెడ్డి




మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతికత, క్రమశిక్షణ, పోటీ పట్ల ఆసక్తి పెరిగేలా పాఠశాల?తల్లిదండ్రుల సమన్వయం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పిల్లల విద్యను కేవలం పాఠశాలపైనే వదిలేయకుండా తల్లిదండ్రులు కూడా సమయానుకూలంగా పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విద్యా నైపుణ్యాల పెంపుదలకు ఇలాంటి సమావేశాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. పాఠశాలలో అవసరమైన మరమ్మత్తులు, తాగునీరు, పరిశుభ్రత, క్రీడా సామగ్రి, తరగతి గదుల సదుపాయాలపై తల్లిదండ్రులు ప్రస్తావించిన సమస్యలను గుర్తించి త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ పథకాలు, కార్పొరేట్ రంగం సహాయాన్ని కూడా ఆకర్షించేలా పనిచేస్తానని అన్నారు.పాఠశాల నిర్వహణ విషయాల్లో పారదర్శకత ఉండాలని, విద్యార్థుల హాజరు పెంపుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. "మన ప్రాంత పిల్లలు కూడా మంచి ర్యాంకులు సాధించి రాష్ట్రంలో నిలవాలంటే అందరం కలిసి కృషి చేయాలి" అని శివనాగిరెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ పేదల అభ్యున్నతికి మెప్మా సేవలు ప్రశంసనీయం--

## మంత్రి ఎన్ఎండి ఫరూక్--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05–నంద్యాల పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన కోసం జరుగుతున్న కార్యక్రమాలు, మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి పథకాల అమలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జరుగుతున్న చర్యల వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి నివేదించారు.భాస్కర్ రెడ్డి మంత్రికి అందజేసిన నివేదికలో నంద్యాల పట్టణంలోని మహిళా సంఘాల కార్యకలాపాలు, పేద కుటుంబాల జీవనోపాధి అవకాశాల పెంపు, స్వయం సహాయక సంఘాలకు రుణాల అందజేత, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఆదాయ వృద్ధి కార్యక్రమాల అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో వస్తున్న మార్పులను స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పట్టణ పేదల సంక్షేమం కోసం మెప్మా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణాల్లో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని తెలిపారు. మెప్మా కార్యకలాపాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని మరింత వేగంగా పనిచేయాలని సూచించారు.మంత్రిని కలిసిన సందర్భంగా భాస్కర్ రెడ్డి గారు ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణాన్ని పేదరిక నిర్మూలనలో ఆదర్శంగా నిలిపేందుకు మెప్మా మరింత కృషి చేస్తుందని తెలిపారు.

# జర్నలిస్టులు తమ కళ్లను కాపాడుకోవాలి





విభారే న్యూస్. కర్నూలు టౌన్. డిసెంబర్. 5జర్నలిస్టు లు తమ కళ్ళను కాపాడుకోవాలని, సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి నిల్వ చేయడానికి, ప్రదర్శించడానికి జర్నలిస్టులు కంప్యూటర్ల తో పనిచేయడం వల్ల కంటి చూపు ప్రమాదంలో పడకుండా సరిపడే కంటి అద్దాలను వాడాలని, కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి సి, వెంకటనారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి సుబ్బారెడ్డి కోరారు. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం నందు కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ విద్యాసంస్థల అధినేత, ఏపీ ఇంజనీరింగ్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి సుబ్బారెడ్డి ఏర్పాటు చేసిన కమిటీ అద్దాలను సీనియర్ జర్నలిస్టు మిసాల రామస్వామి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అత్యధిక జర్నలిస్టు లు పేదరికంతోనే విధులు నిర్వహించడం జరుగుతుందని, పేద ప్రజల పక్షాన, జర్నలిస్టుల పక్షాన నిలబడతానని చెప్పారు. సర్వేజనా సుఖినోభవంతు భారతీయ సంప్రదాయమని ఆ ఆలోచనతోనే గుడులకు ఇతర సేవా కార్యక్రమాలకు 15 లక్షలకు పైగా ఇచ్చానని ముందు ముందు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని కెవి సుబ్బారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ పనులపై పరిశీలన--

## పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆదేశం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 05–నంద్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటవుతున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత డీఈ పవన్ కుమార్. ఏఇ హిమబిందు , అధికారులతో కలిసి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విగ్రహ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు గౌరవంగా తలచే విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190